బేగంపేట ఫ్లై ఓవర్‌పై కారు దగ్ధం

బేగంపేట, ఆగస్టు 4: బేగంపేట ఫ్లై ఓవర్‌పై ఓ కారు దగ్ధమైంది. ఈ ఘటన శనివారం అర్ధరాత్రి జరిగింది. బేగంపేట పోలీసుల కథనం ప్రకారం.. దమ్మాయిగూడకు చెందిన రవీందర్, అతడి భార్య సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు. హైటెక్ సిటీలో ఉద్యోగం చేస్తున్నారు. శనివారం రాత్రి డ్యూటీ ముగించుకొని కారులో ఇంటికి బయలుదేరారు. బేగంపేట ఫ్లై ఓవర్ వద్దకు రాగానే.. కారు ముందు భాగం బానేట్ నుంచి దట్టమైన పొగలు రావడాన్ని రవీందర్ గుర్తించాడు. వెంటనే కారును పక్కకు ఆపాడు. కారు బానెట్ తీసి చూడగా.. ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే 100 నంబర్‌కు కాల్ చేసి సమాచారమిచ్చాడు. ఘటనా స్థలానికి అగ్నిమాపక సిబ్బంది చేరుకొని మంటలను ఆర్పివేశారు. ఈ ఘటనలో ఎవ్వరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. కారు మాత్రం సగం మేరకు కాలిపోయింది. బేగంపేట పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

వృద్ధురాలి మెడలో నుంచి గొలుసు చోరీ

మేడ్చల్, ఆగస్టు 4: లోన్ ఇస్తామంటూ ఇంటికి వచ్చిన గుర్తు తెలియని ఓ వ్యక్తి వృద్ధురాలి మెడలోని గొలుసు లాక్కెళ్లిన ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. డబిల్‌పూర్ గ్రామ నివాసి చుక్కమ్మ వృద్ధురాలు. ఆమె ఇంటికి ఆదివారం ఉదయం 10 గంటల సమయంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి వచ్చి.. లోన్ ఇస్తామని ఇంట్లోకి ప్రవేశించాడు. ఇంట్లో ఆమె ఒంటరిగా ఉన్న విషయాన్ని గమనించిన దుండగుడు వృద్ధురాలి మెడలోని 3 తులాల బంగారు గొలుసును లాక్కొని ద్విచక్ర వాహనంపై పారిపోయాడు. బాధితురాలు మేడ్చల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ చంద్రమోహన్, ఏసీపీ కిషన్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ సైదేశ్వర్

దారి దోపిడీ.. ఏడుగురి అరెస్ట్

మెహిదీపట్నం, ఆగస్టు 4: దారి దోపిడీకి పాల్పడ్డ ఏడుగురు సభ్యులతో పాటు ఓ బాలుడిని హుమాయున్‌నగర్ పోలీసులు ఆదివారం అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. వారి వద్ద నుంచి ఒక బంగారు గొలుసు, కత్తి, సెల్‌ఫోన్, ఓ ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం మెహిదీపట్నంలో ఉన్న దక్షిణ, పశ్చిమ మండలం డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ చంద్రమోహన్, ఆసిఫ్‌నగర్ ఏసీపీ కిషన్‌కుమార్, హుమాయున్‌నగర్ ఇన్‌స్పెక్టర్ సైదేశ్వర్, అదనపు ఇన్‌స్పెక్టర్ జి.బాలకృష్ణతో కలిసి వివరాలను వెల్లడించారు. మాసాబ్‌ట్యాంక్ పీఎస్‌నగర్‌కు చెందిన శ్రీమంత్‌కుమార్‌ను శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కత్తితో బెదిరించి, అతడి వద్ద నుంచి సెల్‌ఫోన్, బంగారు చైన్ లాక్కొని పారిపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. గంటల వ్యవధిలోనే దారి దోపిడీకి పాల్పడ్డ నిందితులను పట్టుకున్నారు. బజార్‌ఘాట్‌కు చెందిన మహ్మద్ ఎజాజ్ ఖురేషి(22), సాహిల్ ఫర్దీన్ ఖాన్(21), నీరటి ప్రశాంత్(22), కోటమ్మ బస్తీకి చెందిన కొల్లపురి సాయి(22), విజయనగర్ కాలనీకి చెందిన పెయ్యాల రాజశేఖర్(26), అంజుమన్ కాలనీకి చెందిన మహ్మద్ ఖలీల్(22), కోటమ్మ బస్తీకి చెందిన జింకా అభిలాష్ మోహన్(19) తో పాటు మరో బాలుడు ఓ ముఠాగా ఏర్పడి దారి దోపిడీలకు పాల్పడుతున్నారు. శనివారం రాత్రి పీఎస్‌నగర్ నుంచి ఆసిఫ్‌నగర్‌కు వెళ్తున్న శ్రీమంత్‌కుమార్, అతడి స్నేహితుడిని నిందితులు అడ్డుకొని కత్తితో బెదిరించి ఫోన్, బంగారు చైన్‌ను దొంగిలించారు. ఆదివారం నిందితులను మాసాబ్‌ట్యాంక్ సమీపంలో పోలీసులు పట్టుకున్నారు.

న్యాయవాదులకు ఏడు లక్షల జీవిత బీమా

సొసైటీ మీటింగ్‌లో ఏకగ్రీవ తీర్మానం

నాంపల్లి కోర్టులు, ఆగస్టు 4 (నమస్తే తెలంగాణ): న్యాయవాదుల పరస్పర సహాయక సహకార సంఘం (సొసైటీ) 25వ సర్వసభ్య సమావేశంలో ఏడు లక్షల జీవితబీమా సౌకర్యాన్ని అమలు చేసేందుకు ఏకగ్రీవ తీర్మానాన్ని ఆదివారం ప్రవేశపెట్టారు. ఆరోగ్య కార్డుల ద్వారా రూ.2.5 లక్షల ఉచిత వైద్యం, అంత్యక్రియల ఖర్చుల కోసం రూ. 50 వేలు అందించనున్నట్టు సభ్యులు ఆమోదించారు. సొసైటీ ఆధ్వర్యంలో తక్కువ వడ్డీతో బంగారంపై రుణాలు, విద్యలో విశేష ప్రతిభ కనబర్చిన సభ్యుల పిల్లలకు ప్రతిఏటా ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్నట్టు తెలిపారు. న్యాయవాదుల సంక్షేమమే ధ్యేయంగా సొసైటీ ముందుకు సాగుతున్నదని కార్యదర్శి పొలిశెట్టి రవి నివేదికను చదివి వినిపించారు. నాంపల్లి, సికింద్రాబాద్, రంగారెడ్డి, సిటీ సివిల్ కోర్టుల్లో ఉచిత వైద్య సేవలందించేందుకు డిస్పెన్సరీలను ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో డైరెక్టర్లు మాణిక్‌ప్రభు, మహేశ్వర్, శ్రీధర్, మణికొండ ప్రవీణ్, శ్రీనాథ్, రాజీవ్‌రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 200 మందిపై కేసులు

జూబ్లీహిల్స్, ఆగస్టు 4: సైబరాబాద్ పోలీసులు శనివారం రాత్రి నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 200 మందిపై కేసులు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో 153 ద్విచక్ర వాహనాలు, 11 ఆటోలు, ట్రాలీలు, 31 నాలుగు చక్రాల వాహనాలు, 5 భారీ వాహనాల డ్రైవర్లు పట్టుబడ్డారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించాలని అధికారులు సూచించారు.

ఒడిశా కేంద్రంగా గంజాయి రవాణా

రూ.2.97 కోట్ల విలువ చేసే గంజాయి, వాహనాల సీజ్

సిటీబ్యూరో, ఆగస్టు 4 (నమస్తే తెలంగాణ): ఒడిశా కేంద్రంగా తెలంగాణ మీదుగా మహారాష్ట్రకు గంజాయి రవాణా చేస్తున్న ముఠా గుట్టును సైబరాబాద్ ఎస్‌ఓటీ పోలీసులు రట్టు చేశారు. గంజాయి రవాణా చేస్తున్న ఐదుగురు ముఠా సభ్యులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.2.97 కోట్ల విలువ చేసే 803 కిలోల గంజాయి, డీసీఎం వ్యాన్, కారు, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. సైబరాబాద్ పోలీసు కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శంషాబాద్ డీసీపీ రాజేశ్, ఎస్‌ఓటీ డీసీపీ శ్రీనివాస్ కేసు వివరాలను వెల్లడించారు. ఏపీలోని అరకు ప్రాంతానికి చెందిన ప్రధాన గంజాయి సరఫరా దారుడైన రాము దేశంలోని వివిధ రాష్ట్రాలకు పెద్ద ఎత్తున గంజాయి సరఫరా చేస్తున్నాడు. ఇందుకోసం ఒడిశాకు చెందిన సోమ్‌నాథ్ ఖారాను నియమించుకున్నాడు. రాము సూచన మేరకు సోమ్‌నాథ్ ఖారా డీసీఎం వాహనాల్లో గంజాయిని రవాణా చేస్తుంటాడు. ఈ క్రమంలోనే కర్ణాటకకు చెందిన డీసీఎం డ్రైవర్లు సంజీవ్ విఠల్‌రెడ్డి, సంజీవ్ కుమార్ హల్లప్పను పరిచయం చేశాడు. సంజీవ్ విఠల్‌రెడ్డికి సొంతంగా డీసీఎం వాహనం ఉంది. అతడు మరో డ్రైవర్ సంజీవ్ కుమార్ హల్లప్పతో కలిసి వివిధ ప్రాంతాలకు గూడ్స్ రవాణా చేస్తుంటాడు. అయితే, ఒడిశా నుంచి మహారాష్ట్రకు కమీషన్ పద్ధతిపై డీసీఎం వ్యాన్‌లో గంజాయిని రవాణా చేయాలని సంజీవ్ విఠల్‌రెడ్డితో సోమ్‌నాథ్ ఖారా ఒప్పందం కుదుర్చుకున్నాడు. సోమ్‌నాథ్ ఆదేశాల మేరకు సంజీవ్‌రెడ్డి, సంజీవ్ కుమార్ కలిసి ఈ నెల 1న వైజాగ్‌లో రసాయన డ్రమ్ములను డీసీఎంలో లోడ్ చేసుకున్నారు. అదే రోజు సోమ్‌నాథ్ ఖారా తన స్నేహితుడైన జగసున, సునీల్ ఖోస్లాతో కలిసి ఒక అద్దె కారులో గంజాయితో నిండిన 26 గోనె సంచులను తీసుకొచ్చి సంజీవ్‌రెడ్డి డీసీఎంలో లోడ్ చేశారు. డీసీఎం వ్యాన్‌ను తీసుకుని సంజీవ్‌రెడ్డి, సంజీవ్ కుమార్ అక్కడి నుంచి బయలు దేరగా.. వారి వెనుకాల కారులో పైలెటింగ్ చేస్తూ సోమ్‌నాథ్, అతడి స్నేహితుడు వచ్చారు. ఈనెల 3న నగర శివారులోని పెద్ద గోల్కొండ ప్రాంతానికి చేరుకున్నారు. అప్పటికే సమాచారం అందుకున్న బాలానగర్ ఎస్‌ఓటీ, శంషాబాద్ పోలీసులు అనుమానాస్పదంగా వస్తున్న డీసీఎంను ఆపి తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో గంజాయి బయట పడటంతో డీసీఎం డ్రైవర్లు సంజీవ్ విఠల్‌రెడ్డి, సంజీవ్‌కుమార్‌తో పాటు కారులో వస్తున్న సోమ్‌నాథ్ ఖారా, సునీల్ ఖోస్లా, జాగసును అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి గంజాయి, వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ సమావేశంలో ఎస్‌ఓటీ అదనపు డీసీపీ శోభన్ కుమార్, శంషాబాద్ ఏసీపీ కె.ఎస్.రావు, బాలానగర్ ఎస్‌ఓటీ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, శంషాబాద్ ఇన్‌స్పెక్టర్ నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ బ్యాంక్ ఇలాహాబాద్ ALLAHABAD

ఇండియన్ బ్యాంక్, జోనల్ ఆఫీస్, లీగల్ డిపార్ట్‌మెంట్
4వ అంతస్తు, లిబర్టీ ప్లాజా, హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 500029

అనుబంధం – IV-A (రూల్ 8(6)కు నిబంధన చూడండి)
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన. దిగువ తెలిపిన రుణగ్రహీతల నుండి ఇండియన్ బ్యాంక్, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఉన్న బకాయి మొత్తాన్ని రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టబడిన/ చార్జ్ చేయబడిన, ఇండియన్ బ్యాంక్, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే లాంఛన ప్రాయ (ఏది వర్తిస్తే అది) స్వాధీనత చేపట్టబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు 21.08.2024న ఉ. 11.00 గం. నుండి సా. 4.00 గం.వరకు ''ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా'' మరియు ''అక్కడ ఏమున్నవో అవి'' ప్రాతిపదికన విక్రయించబడతాయని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. ఇ-వేలం విధానం ద్వారా అమ్మకానికి ఉంచిన ఆస్తి వివరాలు దిగువనీయబడినవి.

ఇండియన్ బ్యాంక్, మల్లాపురం బ్రాంచ్
సంప్రదించు వ్యక్తి పేరు: అవుల వెంకటేశ్వరలు
మొబైల్ నం. 9948123054

క్ర.సం. 1: రుణగ్రహీతల పేరు: శ్రీ బండి ప్రవీణ్ కుమార్ మరియు శ్రీ బండి పుష్ప రేఖ. **అమౌంట్ రికవరీ : 01.08.2024 నాటికి రూ. 54,79,298.00/- (యాభై నాలుగు లక్షల డబ్బై తొమ్మిది వేల రెండు వందల తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే) ఆస్తి సవివరమైన వివరణ:** హైదరాబాద్, నల్లకుంట వద్ద ఉన్న రాయల్ విల్లా 463గా తెలిసిన మరియు MCH నం. 2-1-461, 462/462/2 ఆవరణలో 576 చ.గజాలలో 30.00 చ.గజాల విస్తీర్ణం భూమి అవిభాజ్య వాటాతో పాటు కారు పార్కింగ్ మరియు కామన్ ఏరియాలు, బాల్కనీలు కలుపుకొని విస్తీర్ణం ప్లింత్ ఏరియా 1600 చ.అడగులు, 5వ అంతస్తు, రెసిడెన్షియల్ ఫ్లాట్ నం. 501 యావత్తు. మరియు సరిహద్దులు: ఉత్తరం : ఖాళీ, దక్షిణం: ఖాళీ, తూర్పు: కారిడార్ & ఖాళీ, పడమర: ఖాళీ.

ఆస్తి పై రుణభారాలు	లేవు
రిజర్వు ధర	రూ. 82.80 (ఎనభై రెండు లక్షల ఎనభై వేలు మాత్రమే)
బయానా మొత్తం	రూ. 8.30 (ఎనిమిది లక్షల ముప్పై వేలు మాత్రమే)
బిడ్ ఇంక్రిమెంటల్ మొత్తం	రూ. 50,000/- (యాభై వేల రూపాయలు మాత్రమే)
ఇ-వేలం తేది మరియు సమయం	**తేది: 21.08.2024 ఉ. 11.00 గం.ల నుండి సా. 4.00 గం.వరకు**
ఆస్తి ID No.	IDIB6493567268

ఇండియన్ బ్యాంక్, కాకతీయ నగర్ బ్రాంచ్
సంప్రదించు వ్యక్తి పేరు: దీపక్ కుమార్ శ్రీవాస్
మొబైల్ నం. 9848172875

క్ర.సం. 2: రుణగ్రహీతల పేరు: 1) మెస్సర్స్ FM కన్‌స్ట్రక్షన్స్ (భాగస్వామ్య సంస్థ) & 2) మహమ్మద్ ఫహీముద్దీన్ 3) మహమ్మద్ ముఖీముద్దీన్ అప్జల్ ఇంటి నం. 9-4-84/43 మరియు 9-4-84/43-1, కాకతీయనగర్ కాలనీ, హైదరాబాద్ జిల్లా - 500 008. **అమౌంట్ రికవరీ: 01.08.2024 నాటికి రూ.** SMS ఖాతా నం. 873257656, రూ. 2207556/- (ఇరవై రెండు లక్షల ఏడు వేల ఐదు వందల యాభై ఆరు రూపాయలు మాత్రమే) + Ind తనఖా-61137 43457, రూ. 3963454/- (ముప్పై తొమ్మిది లక్షల అరవై మూడు వేల నాలుగు వందల యాభై నాలుగు రూపాయలు మాత్రమే), మొత్తం బకాయి రూ. 6171010/- (అరవై ఒక్క లక్షల డబ్బై ఒక్క వేల పది రూపాయలు మాత్రమే) **ఆస్తి సవివరమైన వివరణ:** తెలంగాణ రాష్ట్రం, ఉప-జిల్లా SRO ఖైరతాబాద్ మరియు హైదరాబాద్ రిజిస్ట్రేషన్ జిల్లా లోపల మరియు కాకతీయ నగర్ కాలనీ హైదరాబాద్ వద్ద ఉన్న 332.64 చదరపు మీటర్లకు సమానమైన 396 చదరపు గజాల విస్తీర్ణపు ఇంటి నం. 9-4-84/43 మరియు 9-4-84/43-1 కలిగిన ఆ ఆస్తికి సమానమైన తనఖా (భూమి మరియు భవనం) సరిహద్దులు: ఉత్తరం : 40అ వెడల్పు రోడ్, దక్షిణం: శ్రీ కృష్ణ మూర్తి యొక్క ఇంటి నం. 9-4-84/42, తూర్పు: శ్రీ కె.యస్. శంకర్‌రావు యొక్క ఇ.నం. 9-4-84/5, పడమర: 40అ. వెడల్పు రోడ్.

ఆస్తి పై రుణభారాలు	లేవు
రిజర్వు ధర	రూ. 389.81 లక్షలు
బయానా మొత్తం	రూ. 40.00 లక్షలు
బిడ్ ఇంక్రిమెంటల్ మొత్తం	రూ. 50,000/- (యాభై వేల రూపాయలు మాత్రమే)
ఇ-వేలం తేది మరియు సమయం	**తేది: 21.08.2024 ఉ. 11.00 గం.ల నుండి సా. 4.00 గం.వరకు**
ఆస్తి ID No.	IDIB873257656

ఇండియన్ బ్యాంక్, బర్కత్‌పుర బ్రాంచ్
సంప్రదించు వ్యక్తి పేరు: జగన్నాథరావు వి.యస్., మొబైల్ నం. 7207302367

క్ర.సం. 3: రుణగ్రహీతల పేరు: శ్రీ లకినేపల్లి వెంకట రవీందర్ రావు తండ్రి రంగారావు మరియు శ్రీమతి యగ్నమూర్తి సత్యవాణి భర్త రవీందర్ రావు, ఫ్లాట్ నం. జి-2, ప్లాట్ నం. 33, జనక్ పురి కాలనీ, గన్‌రాక్ ఎన్‌క్లేవ్ దగ్గర, కార్ఖానా, సికింద్రాబాద్ - 500009. **అమౌంట్ రికవరీ : రూ. 1,15,87,950/- (ఒక కోటి పదిహేను లక్షల ఎనభై ఏడు వేల తొమ్మిది వందల యాభై రూపాయలు మాత్రమే)** (02.08.2024 నాటికి) **ఆస్తి సవివరమైన వివరణ:** తెలంగాణ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా GHMC కాప్రా పరిధిలో ఉన్న కాప్రా గ్రామం, ఈశ్వరిపురి కాలనీ వద్ద ఉన్న పిల్లర్స్ పై RCC రూఫ్ యొక్క 1662.00 చ. అడుగుల మొత్తం బిల్టప్ ఏరియాతో 250.80 చ.మీ.లు లేదా 300 చ.గజాల విస్తీర్ణం బ్లాక్-4 క్రింద కవర్ చేయబడిన సర్వే నం.- 591, 595 & 596, ప్లాట్ నం. 149-సి పై నిర్మించబడిన అసంపూర్తి మొదటి అంతస్తు మరియు గ్రౌండ్ ఫ్లోర్ కలిగిన PTI No. 1010114349, పాత ఇంటి నం. 4-200/149/సి నం. 1-4-200/149/సి (కొత్త) కలిగిన నివాస గృహం యావత్తు. మొత్తం భవనం సరిహద్దులు: ఉత్తరం : ప్లాట్ నం. - 150A, దక్షిణం: ప్లాట్ నం. 149బి, తూర్పు: ప్లాట్ నం. 148డి, పడమర: 30అ. రోడ్.

ఆస్తి పై రుణభారాలు	లేవు
రిజర్వు ధర	రూ. 111.28 లక్షలు (ఒక కోటి పదకొండు లక్షల ఇరవై ఎనిమిది వేల రూపాయలు మాత్రమే
బయానా మొత్తం	రూ. 11.12 లక్షలు (పదకొండు లక్షల పన్నెండు వేల రూపాయలు మాత్రమే)
బిడ్ ఇంక్రిమెంటల్ మొత్తం	రూ. 50,000/- (యాభై వేల రూపాయలు మాత్రమే)
ఇ-వేలం తేది మరియు సమయం	**తేది: 21.08.2024 ఉ. 11.00 గం.ల నుండి సా. 4.00 గం.వరకు**
ఆస్తి ID No.	IDIB 6663645840

ఇండియన్ బ్యాంక్, బర్కత్‌పుర బ్రాంచ్
సంప్రదించు వ్యక్తి పేరు: అవుల వెంకటేశ్వరలు, మొబైల్ నం. 9948123054

క్ర.సం. 4: రుణగ్రహీతల పేరు: శ్రీమతి వర్ధినేని రామలక్ష్మి (రుణగ్రహీత/తనఖాదారు) మరియు శ్రీ వర్ధినేని గిరిధర్ శ్రీనివాస్ (సహ-రుణగ్రహీత/హామీదారు) మరియు మెస్సర్స్ శ్రీ లక్ష్మీ నరసింహ ప్రింటర్స్ శ్రీమతి వర్ధినేని రామలక్ష్మి (యజమాని) భర్త శ్రీ వి. గిరిధర్ శ్రీనివాస్. **అమౌంట్ రికవరీ:** 02.08.2024 నాటికి **రూ. 13,35,355 (పదమూడు లక్షల ముప్పై ఐదు వేల మూడు వందల యాభై ఐదు రూపాయలు మాత్రమే). ఆస్తి సవివరమైన వివరణ** : శ్రీమతి వర్ధినేని రామలక్ష్మి బర్త శ్రీ వి.గిరిధర్ శ్రీనివాస్‌కు చెందిన హైదరాబాద్-500 027, కాచిగూడ కె.జె. ప్రైమ్ రెసిడెన్సీ పేరు క్రింద సుందర్ నగర్ వద్ద ఉన్న మున్సిపల్ నం. 2-4-639 కలిగిన ప్లాట్ పై నిర్మించబడిన నివాస సముదాయంలో 626.66 చ.గజాలలో 20.00 చ.గజాల భూమి UDS 913 చదరపు అడుగుల విస్తీర్ణం (కామన్ ఏరియా మరియు కారు పార్కింగ్ కలుపుకొని) నాల్గవ అంతస్తుపై ఫ్లాట్ నం. 402 యావత్తు మరియు సరిహద్దులు: ఉత్తరం : ఖాళీ, దక్షిణం: కారిడార్ & ప్లాట్ నం. 403, తూర్పు: ఖాళీ, పడమర: కారిడార్ & స్టెయిర్ కేస్ & లిఫ్ట్.

ఆస్తి పై రుణభారాలు	లేవు
రిజర్వు ధర	రూ. 40.57 లక్షలు
బయానా మొత్తం	రూ. 4.05 లక్షలు
బిడ్ ఇంక్రిమెంటల్ మొత్తం	రూ. 0.10 లక్షలు
ఇ-వేలం తేది మరియు సమయం	**తేది: 21.08.2024 ఉ. 11.00 గం.ల నుండి సా. 4.00 గం.వరకు**
ఆస్తి ID No.	IDIB6001128007

ఇండియన్ బ్యాంక్, హిమాయత్‌నగర్ బ్రాంచ్
సంప్రదించు వ్యక్తి పేరు: స్వర్ణ ప్రవ సుందర్రే (B/M) - మొబైల్ నం. 9948123048

క్ర.సం. 1: రుణగ్రహీతల పేరు: శ్రీ టి. గణేష్ కుమార్ (రుణగ్రహీత) మరియు శ్రీమతి టి. రత్న కుమారి (సహ-రుణగ్రహీత), చిరునామా : ఫ్లాట్ నం. 402, సుచిత్ర హోమ్స్, ప్లాట్ నం. 65, 11-12-206, రోడ్డు నం.3, ఆర్.కె.పురం, కొత్తపేట, హైదరాబాద్-500035. **అమౌంట్ రికవరీ: 01.08.2024 నాటికి రూ. 20,27,991.00 /- (ఇరవై లక్షల ఇరవై ఏడు వేల తొమ్మిది వందల తొంభై ఒక్క రూపాయలు మాత్రమే) ఆస్తి సవివరమైన వివరణ:** అన్ని ఎమినిటీస్, ఫిక్చర్స్ & ఫిట్టింగ్స్ మొదలైన వాటితో తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్, సుల్తాన్ బజార్ వద్ద ఉన్న మున్సిపల్ నం. 4-5-227/ఎ, ఆవరణ నం. 4-5-215 to 218 & 227 to 231 కలిగిన నారాయణ్ నాయక్ కాంప్లెక్స్‌గా ప్రసిద్ధి చెందిన వాణిజ్య సముదాయంలో 44.31 చదరపు మీటర్లు లేదా 53.00 చదరపు గజాల విస్తీర్ణపు భూమి దామాషా అవిభాజ్య వాటాతో పాటు 1596 చ.అడుగుల బిల్టప్ ఏరియాతో రెండవ అంతస్తుపై ఫ్లాట్ యావత్తు. **ఆస్తి సరిహద్దులు:** ఉత్తరం : ఖాళీ, దక్షిణం: స్టెయిర్ కేస్ మరియు కారిడార్, తూర్పు: ఖాళీ, పడమర: ఫ్లాట్ నం. 4-5-216.

ఆస్తి పై రుణభారాలు	లేవు
రిజర్వు ధర	రూ. 58,17,000.00
బయానా మొత్తం	రూ. 5,81,700.00
బిడ్ ఇంక్రిమెంటల్ మొత్తం	రూ. 10,000/-
ఇ-వేలం తేది మరియు సమయం	**తేది: 21.08.2024 ఉ. 11.00 గం.ల నుండి సా. 4.00 గం.వరకు**
ఆస్తి ID No.	**IDIBH00804**

ఇండియన్ బ్యాంక్, ఎ.ఎస్ రావునగర్ బ్రాంచ్
సంప్రదించు వ్యక్తి పేరు: జగన్నాథరావు వి.ఎస్, - మొబైల్ నం. 7207302367

క్ర.సం. 6: రుణగ్రహీతల పేరు: శ్రీ వల్లూరి వెంకట నవీన్ చంద్ర మరియు శ్రీ వల్లూరి విజయ లక్ష్మి ఇం.నం. 42-599/72-ఎ, ఎమ్.జె. కాలనీ, మౌలాలి, హైదరాబాద్ - 500040. **అమౌంట్ రికవరీ:** రూ. 61,15,421.00 (31.07.2024 నాటికి) **ఆస్తి సవివరమైన ఆస్తి వివరణ:** రంగారెడ్డి జిల్లా, మల్కాజ్‌గిరి సర్కిల్ & మండలం, జి.హెచ్.ఎమ్.సి. క్రింద, మౌలాలి, మెహిదిజంగ్ కాలనీ వద్ద ఉన్న 225.83 చ.మీటర్లు (900 చ.గజాల అసలు ప్లాట్ ఏరియాలో) లేదా 270 చ.గజాల విస్తీర్ణపు సర్వే నం. 357/1 & 357/3లలో ప్లాట్ నం. 72(భాగం) పై ఇంటి నం. 42-610/5 యొక్క అనుబంధ భూమి యావత్తు. మరియు సరిహద్దులు: ఉత్తరం : ప్లాట్ నం. 72 భాగంలో & ఎస్ నర్సింగ్ రావు ఇల్లు మరియు టి. సుజాత. దక్షిణం: ప్లాట్ నం. 73 భాగం. తూర్పు: ప్లాట్ నం. 75 భాగం, పడమర: వి.వి. నవీన్ చంద్ర & వి. విజయలక్ష్మి యొక్క ఇల్లు & 18 అడుగుల వెడల్పు రోడ్.

ఆస్తి పై రుణభారాలు	లేవు
రిజర్వు ధర	రూ. 83.64 లక్షలు
బయానా మొత్తం	రూ. 8.36 లక్షలు
బిడ్ ఇంక్రిమెంటల్ మొత్తం	రూ. 10,000/-
ఇ-వేలం తేది మరియు సమయం	**తేది: 21.08.2024 ఉ. 11.00 గం.ల నుండి సా. 4.00 గం.వరకు**
ఆస్తి ID No.	**IDIB 890823983**

ఇండియన్ బ్యాంక్, బర్కత్‌పురా బ్రాంచ్
సంప్రదించు వ్యక్తి పేరు: అవుల వెంకటేశ్వరలు - మొబైల్ నం. 9948123054

క్ర.సం. 7: రుణగ్రహీతల పేరు: శ్రీ వర్ధినేని గిరిధర్ శ్రీనివాస్ (రుణగ్రహీత/తనఖాదారు) మరియు శ్రీమతి వర్ధినేని రామ లక్ష్మి (సహ-రుణగ్రహీత). **అమౌంట్ రికవరీ: 31.07.2024 నాటికి రూ.** 17,68,057/- (పదిహేడు లక్షల అరవై ఎనిమిది వేల యాభై ఏడు రూపాయలు మాత్రమే) **ఆస్తి సవివరమైన వివరణ:** శ్రీ వర్ధినేని గిరిధర్ తండ్రి లేట్ శ్రీ వి. సూర్యనారాయణకు ఆస్తి రంగారెడ్డి జిల్లా, కుత్బుల్లాపూర్ మండలం, నిజాంపేట (గ్రామం & గ్రామ పంచాయతీ) వద్ద ఉన్న సర్వే నం. 233/4లో ప్లాట్ నం. 12/భాగం పై 266.66 చ.గజాలలో 33.00 చ.గజాల విస్తీర్ణపు అవిభాజ్య వాటా భూమితో పాటు 1050.00 చ.అడుగుల (కామన్ ఏరియా మరియు కారు పార్కింగ్ కలుపుకొని) ప్లింత్ ఏరియా కలిగిన గ్రౌండ్ ఫ్లోర్ ద్వారకామాయి రెసిడెన్సీ ఫ్లాట్ నం. జి-2 గల ఆవరణ యావత్తు మరియు సరిహద్దులు: **ప్లాట్ నం. 12/భాగం కొరకు సరిహద్దులు:** ఉత్తరం : ప్లాట్ నం. 12/భాగం యొక్క మిగిలిన భాగం, దక్షిణం: 40అ.వెడల్పు రోడ్, తూర్పు: ప్లాట్ నం. 11, పడమర: ప్లాట్ నం.13, **ప్లాట్ కొరకు సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ (ప్లాట్ నం. 12 యొక్క మిగిలిన భాగం) దక్షిణం: కామన్ కారిడార్ & స్టెయిర్ కేస్ (ఫ్లాట్ నం. జి-1), తూర్పు: ఖాళీ, పడమర: ఖాళీ.

ఆస్తి పై రుణభారాలు	లేవు
రిజర్వు ధర	రూ. 36.00 లక్షలు
బయానా మొత్తం	రూ. 3.60 లక్షలు
బిడ్ ఇంక్రిమెంటల్ మొత్తం	రూ. 0.10
ఇ-వేలం తేది మరియు సమయం	**తేది: 21.08.2024 ఉ. 11.00 గం.ల నుండి సా. 4.00 గం.వరకు**
ఆస్తి ID No.	**IDIB 909562946**

బిడ్డర్లు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (https://www.ebkray.in) దర్శించవల్సిందిగా సూచించబడుచున్నారు. సాంకేతిక సహాయం కొరకు 8291220220 పై కాల్ చేయండి. రిజిస్ట్రేషన్ స్టేటస్ కొరకు మరియు బయానా స్టేటస్ కొరకు support.ebkray@psballiance.comకు ఇ-మెయిల్ చేయండి. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫోటోగ్రాఫ్ మరియు వేలం నియమ నిబంధనల కొరకు https://www.ebkray.in దర్శించండి మరియు ఈ పోర్టల్ గురించి స్పష్టీకరణల కొరకు సంప్రదించండి. PSB అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సప్రదించు నం. 8291220220 బిడ్డర్లు వెబ్‌సైట్ https://www.ebkray.inలో సదరు ఆస్తిని వెతికే సమయంలో పైన తెలిపిన ఆస్తి ID నంబర్‌ను ఉపయోగించవల్సిందిగా సూచించడమైనది.

తేది: 04.08.2024, ప్రదేశం: హైదరాబాద్ **అధీకృత అధికారి**

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఎక్ పరివార్ ఎక్ బ్యాంక్

ప్రధాన కార్యాలయం: లోక్‌మంగల్, 1501, శివాజినగర్, పూణె-5,
శాఖ: కూకట్‌పల్లి శాఖ, హైదరాబాద్.

స్వాధీనతా ప్రకటన
(రూల్ 8(1) (స్థిరాస్తుల కొరకు)

దిగువ సంతకందారు **బ్యాంక్